అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 14 ఫిబ్రవరి 2026 పేజీలు : 04

మూసివేత దిశగా ఆర్డిటి హాస్పిటల్స్

- విశిష్ట సేవలందిస్తున్న బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్లు ఆర్డిటి ఆసుపత్రుల గేట్లకు తాళాలు..?
- అతి కష్టం మీద ఈ నెలాఖరు వరకు కొనసాగింపు
- పేద, గ్రామీణ ప్రజల్లో తొంగి చూస్తున్న ఆక్రోసం
- నిధులలేమితో ఆర్‌డిటి సంస్థకు కష్టంగా మారిన నిర్వహణ బాధ్యతలు
- ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ రెన్యువల్ చేయకపోవడంతో ఆగిన నిధులు



విన్సెంట్ ఫెర్రర్

బత్తలపల్లి ఆసుపత్రి

కళ్యాణదుర్గం ఆసుపత్రి

మాంఛూ ఫెర్రర్

అనంతపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద, గ్రామీణ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్డిటి హాస్పిటల్స్ అనివార్య పరిస్థితుల్లో మూసివేతకు రంగం సిద్ధమవుతోంది. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్లులో ఆర్డిటి తరుపున నిర్వహిస్తున్న హాస్పిటల్స్‌ను అతికష్టం మీద ఈ నెలాఖరు వరకు కొనసాగించాలన్న ఆలోచనలో ఉన్నారు. మార్చి మొదటి వారం నుంచి నిధుల లేమితో ఆర్డిటి ఆసుపత్రులను మూసివేసి గేట్లకు తాళాలు వేయాలనే ఆలోచనలో ఆ సంస్థ ఉన్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వ హోం శాఖ పునరుద్ధరించకపోవడం, కొత్తగా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ నాన్చివేత ధోరణితో

కణేకల్ ఆసుపత్రి

కేంద్రం ఉండటంతో నిధులు రాక ఆర్డిటి ఆసుపత్రుల నిర్వహణ అతి కష్టంగా మారిపోతోంది. ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయిస్తాము, సంస్థకు అండగా ఉంటామని కూటమి ప్రభుత్వ నేతలు కింది నుంచి పై స్థాయి వరకు బహిరంగంగా చెబుతున్నప్పటికీ ఆచరణలో ఫైల్ ముందుకు పోవడం లేదు. నేతల హామీలు మాటలకే పరిమితం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 2025వ సంవత్సరం ఏప్రిల్ నుంచి ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ ద్వారా విదేశీ సంస్థల నుంచి నిధులు రాకుండా కేంద్రం ఆపివేయడంతో ఆర్డిటి సంస్థకు కష్టాలు వచ్చాయి. ఎన్నో దశాబ్దాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ వస్తున్న ఆర్డిటి సంస్థ ప్రజల హృదయాల్లో నిలిచింది. ఇలాంటి సంస్థకు చిన్నచిన్న కారణాలు కింది స్థాయిలో ఎక్కడైనా చిన్న తప్పులు ఆధారంగా లైసెన్స్‌ను రెన్యూవల్ చేయకపోవడం తప్పని, ఏదైనా తెలియక చిన్న తప్పు చేసి ఉంటే దానికి సంబంధించి ఫైన్ వేయడం, ముందస్తు హెచ్చరికలు చేయడం, నోటీసులు ఇవ్వడం లాంటి చర్యలు చేపడితే సరిపోతుందని పలువురు మేధావులు అభిప్రాయ పడుతుందన్నారు. ఉరి శిక్ష వేసే వ్యక్తిని కూడా చివరిలో నీ కోరిక ఏంటని న్యాయస్థానాలు అడుగుతుంటాయని, కరువుకు, వెనుకబాటు తనానికి నిలయమైన అనంతపురం జిల్లాలో దివంగత విన్సెంట్ ఫెర్రర్, అన్నెఫెర్రర్ తోపాటు మాంఛూఫెర్రర్ ఇతర ముఖ్యులు ఆర్డిటి సంస్థ ద్వారా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామ, గ్రామాన చేశారు. ఎందరో ఇళ్లల్లోనే కాదు ప్రజల గుండెల్లో వారు నిలిచారు. రాజకీయాలకు అతీతంగా సామాజిక దృక్పథంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆర్డిటి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. ఇందులో భాగంగా ఆర్డిటి సంస్థ తరుపున గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజల కోసం బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్‌లో ఉన్న ఆర్డిటి ఆసుపత్రిలోని సేవలు చెప్పలేనివి. ఈ ఆసుపత్రిలో 611 బెడ్స్‌తో దాదాపు 1000 మంది సిబ్బంది, అధికారులు నిత్యం సేవలు అందిస్తున్నారు. ఈ మూడు ఆసుపత్రిల్లో ఏడాదికి దాదాపు 8.5 లక్షల ఔట్‌పేషంట్లు, 60వేల ఇన్‌పేషంట్స్ సేవలు పొందుతున్నారని ఆర్డిటి వర్గాలు చెబుతున్నాయి. ఈ ఆసుపత్రుల్లో 15వేల కాన్పులు, 16వేల వివిధ రకాల సర్జరీలు జరుగుతుంటాయి. ఇందులో ముఖ్యంగా బత్తలపల్లి ఆసుపత్రికి గ్రామీణ ప్రజలే కాకుండా పట్టణ ప్రజలు కూడా తరలివెళ్తుంటారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల నుంచి కూడా గర్భిణీ స్త్రీలు బత్తలపల్లి ఆసుపత్రులకు వస్తుంటారు. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ చేసి కాన్పులు చేస్తారన్న భయంతో బత్తలపల్లి ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ చేయడానికి బత్తలపల్లి డాక్టర్లు, సిబ్బంది శ్రమిస్తారన్న నమ్మకం మహిళల్లో ఎక్కువగా ఉంది. అందుకే మామూలు కాన్పులు కావాలనుకునే మహిళలు ఎక్కువ మంది ఆర్డిటి ఆసుపత్రిని సంప్రదిస్తుంటారు. అందులో బత్తలపల్లి ఆసుపత్రికి ఇంకా ఎక్కువగా వస్తుంటారు. అదునాథన యంత్ర పరికరాలు, పూర్తి శిక్షణ పొందిన డాక్టర్లు, సిబ్బంది ఉండటంతో ఆర్డిటి ఆసుపత్రులకు గుర్తింపు ఉంది. ఇదే విధంగా ఆర్డిటి ఆసుపత్రిలోని పిల్లల వార్డులకు కూడా ప్రతి యేటా 2 లక్షల మంది ఇన్‌పేషంట్స్ ఉంటారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొత్తగా కాన్పులు అయిన తర్వాత పురిటి బిడ్డలను సంరక్షించేందుకు అదునాథన టెక్నాలజీ కూడా ఆసుపత్రిలో ఉండటం గమనించ దగ్గ విషయం. ఈ నేపథ్యంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో ఆర్డిటి ఆసుపత్రులను సంప్రదిస్తుంటారు. ఆర్డిటి ఆసుపత్రులపై వారిలో ఉన్న అపార నమ్మకమే ఇందుకు కారణం. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన హెచ్ఐవి బాధితులకు కూడా వివిధ రూపాల్లో కౌన్సిలింగ్ ఇవ్వడం, ప్రతి సంవత్సరం నెలల వారీగా మందులు పంపిణీ చేయడం లాంటివి విశిష్ట సేవలను కూడా అందిస్తోంది. ఈ విధంగా బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్లులోని ఆర్డిటి ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వివిధ ఆరోగ్య సమస్యలపై విశిష్ట సేవలు అందిస్తున్నాయి.

కరోనా సమయంలో అందరికీ బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రి అండ : కరోనా సమయంలో బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రి ఎందరినో ప్రాణాలతో నిలబెట్టింది. ఎన్నో ప్రభుత్వ ఆసుపత్రులు తగిన సేవలు అందించలేక ఇక్కట్లకు గురైన సమయంలో బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రి కోవిడ్-19 పేషంట్లకు విశిష్ట సేవలు అందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. 2020-21లో విస్తృతంగా వచ్చిన కరోనా వైరస్ వల్ల పెద్ద ఎత్తున ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పెద్ద ఎత్తున ప్రాణాలు కూడా కోల్పోయారు. ఈ సమయంలో మిగతా 3 లో...

నేటి నుంచి తిమ్మమ్మ మర్రిమాను ఉత్సవాలు

- ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించనున్న ఎమ్మెల్యే కందికుంట

తిమ్మమ్మ మర్రిమాను విస్తరించిన దృశ్యాలు

నంబులపూలకుంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద శివరాత్రిని పురస్కరించుకుని ప్రతి యేటా ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తుంటారు. ఇందులోభాగంగా ఈనెల 14న రథోత్సవంతో అమ్మవారి ఊరేగింపు, అదేరోజు ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలోల రథోత్సవం అంరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదే విధంగా 15న మహాశివరాత్రిర సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరిస్తారు. సాయంత్రం నుంచి తిమ్మమాంబ జీవిత చరిత్ర బుర్రకథ రూపంలో వివరించనున్నారు. వీటితోపాటు పలు నాటకాలు కూడా ప్రదర్శించనున్నారు.

తిమ్మమ్మ మర్రిమాను విశిష్టత : బుక్కపట్నంలోని వెంకటరాములు, మంగమాంబ దంపతుల కుమార్తె తిమ్మమాంబ చరిత్ర అద్భుతం. 1335లో నంబులపూలకుంట మండలం గూటి బయలుకు చెందిన బాలవీరయ్యతో వివాహం జరిగింది. భర్తకు కుష్టువ్యాధి సోకగా ఆమె ఐదేళ్లు సపర్యలు చేశారు. 1355లో భర్త మరణించగా, తట్టుకోలేక తిమ్మమాంబ సతీసహగమనం చేశారు. ఆ సమయంలో నాలుగు వైపులా నాటిన మర్రి కొమ్మలే తిమ్మమ్మ మర్రిమానుగా విజాజిల్లుతోందని చరిత్ర కథలు వినిపిస్తున్నాయి. అప్పుడు నాటిన కొమ్మలే దాదాపు 600 ఏళ్లుగా విస్తరిస్తూ నేడు దాదాపు 8.5 ఎకరాల్లో విస్తరించి 1989లోనే గిన్నిస్ బుక్ ఆఫ్‌ది రికార్డులో స్థానం సంపాదించుకుని తిమ్మమ్మ మర్రిమానుగా ప్రసిద్ధి చెందింది. వీటితోపాటు తిమ్మమాంబ, బాల వీరయ్యదర్శనాంతరం తిమ్మ మాంబ సతీసహగమనం చేసిన ప్రదేశంలో తిమ్మమ్మ కోట, శివప్రాజెక్టు, తిమ్మమ్మ ఘాట్, ఓబుళదేవర గుట్టలో వెలసిన గణపతి, లక్ష్మినరసింహస్వామి, కనకదుర్గమ్మ, కైవారం తాత, అయ్యప్పస్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయాలను సైతం భక్తాదులు దర్శించుకునే వెసులుబాటులు ఉన్నాయి.

భక్తుల విశ్వాసం : శివరాత్రిరోజున చన్నీళ్లస్నానంచేసి తడి బట్టలతో తిమ్మమ్మమారయ్య సమాధిచుట్టూబేసి సంఖ్యలో ప్రదర్శనలుచేస్తే అమ్మవారివద్ద కోరిన కోరికలు నేరవేరుతాయని భక్తుల విశ్వాసం. అదే విధంగా అక్కడే ఉన్న వట వృక్షమునకు ముడుపులు కడితే వారికి పిల్లలు కానివారికి సంతానం కలుగుతుందని మహిళల గట్టినమ్మకం. ఇక ఆద్యాత్మిక పరంగా మర్రిచెట్టు త్రిమూర్తులు చెట్టుగాభావిస్తారు, బెరడులో మహా విష్ణువు ఉంటాడని అదే విధంగా వేరులో బ్రహ్మ,కొమ్మ కొమ్మలోశివుడు ఉంటారని, అదే విధంగా మర్రిచెట్టు క్రింద దక్షాణమూర్తి ధ్యానములు చేస్తున్నట్లు ప్రజల విశ్వాసం.

ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే :

ఈసారిజరిగే తిమ్మమ్మమర్రిమాను ఉత్సవాలను ఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని దగ్గరుండి అన్ని ఏర్పాట్లను గత కొద్దిరోజులనుంచి అధికారులను, నాయకులను అప్రమత్తం చేస్తూ నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల నాలుగు జిల్లాల నుంచి భక్తులు అధికంగా విచ్చేయనున్న సందర్భంగా వచ్చే భక్తాదులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చూడాలని అధికారులకు ఇదివరలోనే ఆదేశించిన విషయం తెలిసిందే.

రైల్వే సౌకర్యాలపై రైల్వే బోర్డు ఛైర్మన్‌కు విన్నవించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

రైల్వే బోర్డు ఛైర్మన్ ను కలిసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన పలు రైల్వే సౌకర్యాల అమలుపై రైల్వే బోర్డు ఛైర్మన్ సతీశ్ కుమార్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం న్యూఢిల్లీ లోని రైల్వేభవన్‌లోకలిసి రైల్వేబోర్డుకు అధికారికంగా విజ్ఞప్తి చేశారు. రైల్వే బోర్డు ఛైర్మన్ దృష్టికి ఎంపీతీసుకెళ్లిన విషయాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి. అనంతపురం రైల్వే స్టేషన్‌లో ఆగే 66559/66560 అను నంబర్ల రైళ్లు ప్రజలకుఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొంటూ, ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రస్తుతం ఉన్న 12 కోచ్‌లు సరిపోవడం లేదని ఎంపీ తెలిపారు. భద్రత, సౌకర్యాల దృష్ట్యా అదనంగా మూడు కోచ్‌లు జత చేయాలని ఆయన కోరారు. మచిలీపట్నం- బెంగళూరు (యశ్వంత్‌పూర్) మధ్య నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/17212) ప్రస్తుతం ప్రత్యామ్నాయ రోజుల్లో మాత్రమే నడుస్తోందని, రోజువారీ ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దీనిని ప్రతిరోజూ నడపాలని విజ్ఞప్తి చేశారు. బెంగళూరు-విజయవాడ మధ్య ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ఈ మార్గంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రతిరోజూ నడపాలని కోరారు. ఇది రెండు రాష్ట్రాల మధ్య ఆర్థిక, విద్యా, వ్యాపార సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అనంతపురం జిల్లా కేంద్రంగా ఉన్నందున, రాజధాని ఎక్స్‌ప్రెస్ (22691/22692) సహా యశ్వంత్‌పూర్-బీదర్, యశ్వంత్‌పూర్-లాతూర్ రోడ్ ఎక్స్‌ప్రెస్‌లకు అనంతపురం స్టేషన్‌లో స్టాపేజ్ కల్పించాలని కోరారు. గుత్తి స్టేషన్‌లో కోయంబత్తూర్-నిజాముద్దీన్ కొంగు ఎక్స్‌ప్రెస్, తిరుపతి-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లకు స్టాపేజ్ ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. అలాగే యాడికి మండల ప్రజల సౌకర్యార్థం రాయలచెరువు స్టేషన్‌లో ధర్మవరం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌కు స్టాపేజ్ కల్పించాలనికోరారు. గుంతకల్లు-తిరుపతి ప్యాసింజర్‌రైలు (57403/57404) పాత సమయాలను పునరుద్ధరించాలని, అలాగే కల్లూరు స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజ్ కల్పించాలని ఎంపీ విజ్ఞప్తిచేశారు. ఈఅన్నిఅభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించి, అనంతపురం నియోజకవర్గ ప్రజల ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని రైల్వే బోర్డును ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు కోరారు.

హోల్డ్ తెచ్చిన తంటా....రెవిన్యూ లో రచ్చ రచ్చ..!!..

- వివాదంలో ఉన్న భూమిపై .....తాసిల్దార్ కం టీం చేసిన తతంగం... - 10 న హోల్డ్ ఓపెన్ ... 24 గంటల లోపే !! న భూమి రిజిస్ట్రేషన్... - నేను కొత్త మా సిబ్బంది నాకు చెప్పలేదు.... అందుకే తప్పిదం జరిగింది... - నా చాంబర్లో గట్టిగా అరిస్తే క్రిమినల్ కేసులు పెడతా.... తాసిల్దార్... - ఓ భూ వివాదంలో తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు.

తాసిల్దార్ తో చర్చిస్తున్న మండల కన్వీనర్ బృందం , తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న నరేష్

గోరంట్ల ఫిబ్రవరి 13 ప్రభాత వార్త.

గోరంట్ల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యపు పనితీరువల్ల తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్య వివాదం చోటుచేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గత కొంత కాల క్రితం మండలంలోని వానవోలు పంచాయతీ గుంటి పల్లి గ్రామం సర్వే నంబర్ 624 /3బి లోని 1.98 ఎకరాల భూమికి సంబంధించిన వారసులమధ్య వివాదం నెలకొని వారి ఫిర్యాదులతో గత తాసిల్దార్ ఆ భూమిని హోల్డ్‌లో పెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈనేపథ్యంలో ఇటీవల గోరంట్ల తాసిల్దార్ బాధ్యతలుచేపట్టిన ఐదురోజుల్లోపే ఆ వివాదం లోని భూమిని హోల్డ్ నుంచి ఓపెన్ చేయడం 24గంటల్లోపే ఆభూమి మరొకరి పేరిట రిజిస్టర్ కావడం ఆటో మోటివేషన్ జరగడం వన్‌బి రావడం చకచక జరిగిపోయాయి. అయితే గతంలో ఆభూమిని హోల్డ్‌లో పెట్టిన వారసులు నరేష్ కుటుంబీకులు ఈసమాచారం తెలుసుకొని స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి జిల్లా కార్యదర్శి నరేష్ తదితరులతో చేరుకొని తాసిల్దార్ మధుసూదన్ నాయక్ పై వాగ్దివాదానికి దిగారు. అయితే భూమి వివాదంలో ఉన్న విషయం నాకు తెలియదని నేను కొత్తగా వచ్చానని దానికి కారణం మా కంప్యూటర్ ఆపరేటర్ అని చెప్పడంతో వారు ఒక్కసారిగా కంప్యూటర్ ఆపరేటర్ పై తీవ్రస్థాయిలో మండిపడుతూ అలాంటి వ్యక్తిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

హోల్డ్ ఓపెన్ కి ముందు ఏం జరిగింది.... గత కొంతకాలంగా వివాదంలో ఉన్న భూమికి సంబంధించి వారసులుగా భావించే వ్యక్తులు ఇటీవల రెవిన్యూ అధికారులు నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ లో ఫిర్యాదు చేసుకున్నారని సంబంధిత అధికారులు స్పందిస్తూ సమస్యను పరిష్కరించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వివాదంగా భావిస్తున్న భూమి ఇది వరకు పరిమళ పేరుతో ఉండడంతో ఆ కుటుంబీకులు స్థానిక తాసిల్దార్ మధుసూదన్ నాయక్ కు డిజిటల్ సిగ్నేచర్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ దరఖాస్తు పై సంబంధిత విఆర్ఓ ఒక రిపోర్టు తయారుచేసి తాసిల్దార్ అందజేయడంతో ఆ తాసిల్దార్ ఆ రిపోర్టుపై డిజిటల్ సిగ్నేచర్ కు అనుమతులు జారీ చేస్తూ ఆ ఫైల్ ను కంప్యూటర్ ఆపరేటర్కు అందజేయడం ఆ ఆదేశాలతో ఈనెల 10న ఆపరేటర్ డిజిటల్ సిగ్నేచర్ ఇవ్వడం మరుసటి రోజు ఈనెల 11న ఆ భూమి విజయ్ కుమార్ పేరిట రిజిస్ట్రేషన్ కావడం జరిగిపోయింది. అయితే సమాచారం ఆ భూమికి వారసులుగా భావిస్తున్న నరేష్ కుటుంబీకులు పార్టీ నాయకులతో కలిసి తాసిల్దార్ కార్యాలయంలో వాగ్ధివాదానికి దిగారు.

ఫైల్ వెరిఫికేషన్ బాధ్యత ఎవరిది... వివాదంలో ఉన్న భూమికి సంబంధించిన ఫైల్ తయారీలో విచారణ బాధ్యత వీఆర్వోదా, ఆర్ఐ దా లేక తాసిల్దార్‌దా కంప్యూటర్ ఆపరేటర్ దా అనేప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. విచారించాల్సిన అధికారులు అది చేయకుండా తాసిల్దార్ ఆమోదం తెలిపిన ఫైలు లోని భూమికి డిజిటల్ సిగ్నేచర్ ఇచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ను బలి చేస్తూ ఇటు తాసిల్దార్ అటు విఆర్ఓ మాదేమీ తప్పు లేదని తప్పించుకోవడం కరెక్టేనా అనే ప్రశ్నలు ప్రజల మిగతా 3 లో...

చరిత్ర ఉన్న కళాశాలకు ఒకరిద్దరు వలన చెడ్డపేరు బాగా పనిచేసి మంచి పేరు తీసుకురండి

లెక్చరర్స్ కు ఆర్జేడి జ్ఞానేశ్వర్ ఆదేశాలు లెక్చరర్స్ రికార్డులను పరిశీలించిన ఆర్జేడీ విచారణ నివేదిక ఆర్జేడీ కి అందజేసిన ప్రిన్సిపల్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

లెక్చరర్స్ తో మాట్లాడుతున్న ఆర్జేడీ జ్ఞానేశ్వర్

వార్త ప్రభావం

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ లెక్చరర్స్ లో కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ సమయపాలన పాటించకుండా, ఎఫ్ ఆర్ ఎస్ వేసి బయటికి వెళ్లిపోవడం, తమ క్లాసులను గెస్ట్ లెక్చరర్స్‌తో చెప్పిస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుండడంపై రెండు రోజుల క్రితం వార్త దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించి విచారణ చేసి నివేదిక అందజేయాలని ఉన్నత విద్యాశాఖ ఆర్జేడీ జ్ఞానేశ్వర్ ప్రిన్సిపల్ పద్మశ్రీను ఆదేశించారు. అంతేకాకుండా ఆర్జేడీ శుక్రవారం కళాశాలకు వచ్చారు. మొదట ఆడిట్ ను పరిశీ లించారు. ఆ తర్వాత లెక్చరర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడి మాట్లాడు తూ.... ఎంతో చరిత్ర ఉన్న ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు ఒకరిద్దరు వలన చెడ్డ పేరు వస్తుందని, ఇకనుంచి అలాంటి చెడు పేరు రాకుండా బాగా పనిచేసి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. చరిత్ర ఉన్న కళాశాలలో పనిచే యడం మీ అదృష్టమన్నారు. అలాంటి కళాశాల కు చెడ్డపేరు తీసుకురాకుండా పనిచేయాలన్నారు. అదేవిధంగా లెక్చరర్స్‌కు సంబంధించిన అన్ని రికార్డులను ఆర్జేడీ పరిశీలించారు. అంతేకాకుండా ఆర్జేడీ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ వార్తదినపత్రికలో వచ్చిన కథనంపై విచారణ చేసి నివేదికను ఆర్జేడికి అందజేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అయితే ఆనివేదికలో ఏముందో అన్నది తెలియక లెక్చరర్స్‌లో టెన్షన్ మొదలైంది. అయితే ఏ లెక్చరర్స్ పై చర్యలు తీసుకుంటారో అన్నది వేచి చూడాల్సిందే. ఇకనుంచి అయినా అలాంటి లెక్చరర్స్ ప్రతిరోజు సమయపాలన పాటించి, తమ క్లాసులను తామే చెబుతారా ? లేక గెస్ట్ లెక్చరర్స్ తోనే క్లాసులు చెప్పిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

నేడు 2వ సారి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

-2026-27 బడ్జెట్ కూడా రూ.3 లక్షల కోట్లు దాటుతుందని అంచనాలు

మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేడు (శనివారం) వరుసగా రెండవ ఏడాది రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఆయన తొలిసారి గత ఏడాది ఫిబ్రవరి 28న పూర్తిస్థాయి బడ్జెట్‌ను రూ.3,22,359 కోట్లతో ప్రవేశ పెట్టారు. నేడు రెండవ ఏడాది ఆయన బడ్జెట్ ప్రవేశ పెట్టనుండగా ఈసారి కూడా బడ్జెట్ 3 లక్షల కోట్లుపైనే ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు ప్రాధాన్యతనిస్తూ స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధన దిశగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నట్లు సమాచారం. బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందని రాష్ట్ర ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు తొలిసారి ప్రభుత్వం లో అత్యం త కీలకమైన ఆర్థిక శాఖ బాధ్య తలు లభిం చడం ఎంతో గర్వకారణమని ఆయన ఆర్థిక శాఖ బాధ్యతల ను సమర్థ వంతంగా నిర్వ హిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శివరాత్రికి ముస్తాబవుతున్న శైవ దేవాలయాలు

కనేకల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కనేకల్ పట్టణంలో ఉన్న పంచలింగాల దేవాలయాలను దర్శించుకుని ఆ మహా శివుని ఆశీస్సులు భక్తులు పొందాలని, ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజున భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశమున్నందున ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలై న బస్టాండ్ సమీపంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి. ముల్లా వీధిలో ఉన్న శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయం. చిన్నప్ప రెడ్డి ఇంటిదగ్గ రశ్రీ గరళనాథ స్వామి దేవాలయం. పాత కూరగాయల మార్కెట్ దగ్గర శ్రీ స్వయంబేశ్వర స్వామి దేవాలయం. దిగు గిరి మగాడి లో గ లశ్రీ పాతాళేశ్వర స్వామి దేవాలయం ఈ పంచలింగాల దర్శనం మహాశివరాత్రి రోజున అత్యంత పవిత్రమైన విశిష్టమైనదిగా భావించబడుతుంది. తెల్లవారుజామున నుంచే గంగా జలాల అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని ఆలయాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు సేవా కార్యక్రమాలు, దర్శన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పంచలింగాల దర్శనం చేసి ఆధ్యాత్మికను పొందాలని ఆ మహా శివుని ఆశీస్సులు మహాశివరాత్రిని పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆలయ నిర్వహకులు తెలిపారు.

అంబులెన్సు ఉద్యోగులకు మరింత ప్రోత్సాహం

గుమ్మఘట్ట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్లకార్డులతో ధన్యవాదాలు తెలియజేస్తున్న 108 సిబ్బంది

ఏపీ 108అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈ.యం.టి మరియు పైలెట్‌లకు ముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతంకు అదనంగా ఉద్యోగికి నెలకు 2000రూపాయలను పెంచడంతో గుమ్మఘట్ట అంబులెన్సు ఉద్యోగులు శుక్రవారం హర్షం వ్యక్తంచేశారు జీతం పెంచడంతో పాటు, 5సం",10సం" సర్వీస్ పూర్తి చేసుకొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అయిన ఈ.యం.టి మరియు పైలెట్లు అందరూ హర్షిస్తున్నారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం తో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు అందరూ ఆంధ్రప్రదేశ్ 108 సర్వీస్లో ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (బీ138 దిగిగీ అనుబంధం)ఉద్యోగ సంఘం ద్వారా "ధన్యవాదాలు సిఎం" మరియు "ధన్యవాదాలు భవ్య " అనే ప్లాకార్డులను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు విధినిర్వహణలో మరింత మెరుగైన సేవలు ఆపదలో ఉన్నవారికి అందించస్తామని సిబ్బంది మహేష్, తిప్పేరుద్ర, మల్లికార్జున, గోపినాథ్, తులసి తెలిపారు.

చలో విజయవాడ కార్యక్రమానికి తరలి రండి

రణభేరి కార్యక్రమం ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రణభేరి 2.0 కార్యక్రమంలో భాగంగ చలో విజయవాడ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ మండల అధ్యక్షులు ఇరాలప్ప, ప్రధాన కార్యదర్శి హనుమంతప్ప పిలుపు నిచ్చారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ఎం ఆర్ సి కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రణభేరి 2.0 కార్యక్రమం తెలుస్తోందిలో భాగంగ జీపు జాత కార్యక్రమం నిర్వహించారు. ఫిబ్రవరి 17న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్ జెండ ఊపి జీపు జాత కార్యక్రమమును ఉరవకొండ లో ప్రారంభించి డి.హిరెహాళ్ మండల కేంద్రంకు చేరుకొని కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు మాట్లాడుతూ రణభేరి 2.0లో భాగంగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మంత్రులందరికీ ఫిబ్రవరి 1 నుంచి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. చలోవిజయవాడ కార్యక్రమం జయప్రదంకు ఉపాధ్యాయులందరూ సహకరించాల్సిందిగా ఆయన కోరారు. రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ మాట్లాడుతు పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలి, ఐఆర్ 29శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగుల ఆర్థిక డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మూడు సంవత్సరాలు గడుస్తున్నా పిఆర్సి కమిషన్ ఛైర్మన్ ను నియమించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరాజులు, లింగమయ్య మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే ప్రకటించాలిని, ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ రీయంబర్స్మెంట్ తో పాటు ఈ హెచ్ ఎస్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలని అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారము పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రణభేరి 2.0లోభాగంగా ప్రారంభమైన జీపుజాతా విడపనకల్ ,బొమ్మనహాళ్, డిహిరేహాల్, రాయదుర్గం, కళ్యాణదుర్గం మండలాల మీదుగా అనంతపురం చేరుకొనున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు వేణుగోపాల్ రావు, షానోవర్ భాషా మండల సహాధ్యక్షులు ఆర్.మోహన్ బాబు, ప్రధాన కార్యదర్శి జి. ఎస్.హనుమంతప్ప, జిల్లా జిల్లా కౌన్సిలర్ అయ్యన్న. కోశాధికారి శశిధర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నూరప్ప, మండల నాయకులు శ్రీనాథ్, అరుణ్ కుమార్, గంగాధర్ సూర్యనారాయణ, పంపాపతి, తెలుగు, భాషా ఉపాధ్యాయులు ఉరుకుందప్ప, రమేష్. ఉపాధ్యాయులు, సైపుల్ల, నాగలింగయ్య, మహిళా ఉపాధ్యాయులు జయశ్రీ, సునీత, విజయమ్మ, నాగవేణి, శాంతకుమారి మనీషా, తేజస్విని, యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా యోగివేమన విగ్రహావిష్కరణ

మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కలశాలతో ప్రదక్షిణలు

రొద్దం. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.

మండల పరిధిలోని శేషాపురం గ్రామంలో శుక్రవారం యోగివేమన విగ్రహావిష్కరణ కార్యక్రమం రెడ్డి కుల బంధువులు అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం దాదాపు 300 మంది మహిళలు కలశాలు మోస్తూ యోగివేమనకు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు యోగివేమన చుట్టూ వివిధ రకాల పూలతో అలంకరించి విద్యుత్ లైట్లు ప్రత్యేక అలంకరణగా నిలిచాయి కార్యక్రమానికి తెదేపా నాయకులు సోమశేఖర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి వెంకటరామిరెడ్డి వచ్చిన వారందరికీ పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు వైసిపి నాయకుడు చరణ్ రెడ్డి కార్యక్రమానికి హాజరై యోగి వేమన విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది అనంతరం కుల పెద్దలు మాట్లాడుతూ యోగివేమన పద్యాలను ఆయన చేసిన సేవలను కొనియాడం జరిగింది.

గుప్త నిధుల అన్వేషణ ముఠా అరెస్ట్

కంబదూరు, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త

కంబదూరులో గుప్త నిధుల కోసం అన్వేషిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండల కేంద్రం సమీపంలోని పావుగడ కు వెళ్లే రహదారి పక్కన ఉన్న సుంకరాయన గుట్ట చుట్టూ అనుమానాస్పదంగా కారులో తిరుగుతున్న 5 మందిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ చెప్పారు. పోలీసుల సమాచారం మేరకు గుట్ట పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద రీతిలో సంచరిస్తున్న వాహనాన్ని తనిఖీలు చేయడంతో గుప్త నిధుల ముఠా గుట్టు రట్టయింది. ఒకరు హైదరాబాద్, ఇద్దరు బళ్లారి, మరో ఇద్దరు కర్నూలుకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. గడ్డి పార, గుప్త నిధుల కోసం ఉపయోగించే మిషన్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు.

అనాథ యువతికి అయూర ట్రస్ట్ ఆర్థిక సహాయం

కళ్యాణ్ దుర్గం టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అనాథ యువతికి చెక్కును అందజేస్తున్న అయురా ట్రస్ట్ సభ్యులు

తల్లిదండ్రులను కోల్పోయి ఉద్యోగ లక్ష్యం కోసం ముందుకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కళ్యాణ దుర్గం పట్టణానికి చెందిన ఒక యువతకి అయూర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందచేశారు. గతంలో విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో ఐదు మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయి తిరిగి కోచింగ్ తీసుకునేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి ఆ యువతీకి అయూర ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.64 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగదీశ్ అయూర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు .

వేద ఇంటెక్ కంపెనీ ముందు ఆందోళన

- మృతి చెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్
- వేద ఇంటెక్ కంపెనీ ముందు టెంట్ వేసి వంటావార్పు
- కార్మికుని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఉధృతం
- ఏఐటియుసి, సిఐటియు నాయకులు డిమాండ్

వేద ఇంటెక్ కంపెనీ ముందు వంటావార్పు చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలం కోడూరు పంచాయతీ ముద్దపల్లి గ్రామం వద్ద ఉన్న వేద ఇంటెక్ కంపెనీలో కార్మికునిగా పని చేస్తున్న గోరంట్ల మండలం బూదిలి పంచాయితీ, కాగానపల్లి గ్రామానికి చెందిన చాకలి రమేష్ గురువారం మ్మెసందర్భంగా ఫ్యాక్టరీ సెలవు ప్రకటించినప్పటికీ పదిమందిని పనిచేయటానికి రమ్మని వేదఇంటెక్ కంపెనీయాజమాన్యం పిలుపునివ్వడంతో కార్మికుడు విధి నిర్వహణలో భాగంగా తన ద్విచక్రవాహనంపై వస్తుండగా పాపిరెడ్డిపల్లి గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. అయితే కంపెనీ వారు ఉదయం ఆరు గంటలకే రమ్మని ఓటి ఉందని చెప్పగా కార్మికుడు కంపెనీ వద్దకు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదానికి యాజమాన్యం బాధ్యత వహించాలని కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటియుసి, సిఐటియు నాయకులు శుక్రవారం డిమాండ్ చేస్తూ వేద ఇంటెక్ కంపెనీ ముందు టెంట్ వేసి వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. కార్మికుని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మృతి చెందిన కార్మికుడు రమేష్ భార్య లత, సంవత్సరం చంటి బిడ్డ, కుటుంబ సభ్యులు సాయినాథ్, తండ్రి కిష్టప్ప, తల్లి గంగలమ్మ, అన్న సాయినాథ్, ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కోడూరు రామచంద్ర, సిఐటియు మండల కో కన్వీనర్ బివి వెంకటేష్, సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి, లేపాక్షి సిపిఐ మండల కార్యదర్శి గౌతమ్, వైఎస్ఆర్‌సిపి బిసి సెల్ మండల అధ్యక్షుడు మధురేపల్లి రమేష్, మృతుని బంధువులు వెంకటరాముడు, శ్రీనివాసులు, ఆదినారాయణ, రామకృష్ణ, రంగప్ప, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి - ఆర్డీవో శ్రీనివాస్

గుంతకల్లు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

విద్యార్థులకు ట్రోఫీ అందజేస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్డీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డాక్టర్ బి.ఎస్.రావుస్ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. గెలుపు ఓటములను ప్రతి ఒక్కరు సమాన దృష్టితో చూడాలని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాధికారులు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు తోడ్పడతాయన్నారు. విద్యా క్యాలెండర్‌లో ఆటల పోటీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఆటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల జిల్లా ఇన్‌చార్జ్, ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ ఈరేష్‌బాబు, అధ్యాపకులు పురుషోత్తం, నారాయణస్వామి, విశ్వనాథ్, సమీనాఖాన్, కోఆర్డినేటర్స్ నాగభూషణం, సబితా, పూజ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులు సహకరించాలి

ఏఇ నిజముద్దీన్

రొళ్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మండలంలో 33 కేవీ ఫీడర్ మరమ్మతులలో భాగంగా 11 కేవీ రొళ్ల సబ్‌స్టేషన్ల పరిధిలో వన్నారనపలి, హనుమంతనపల్లి, గుడ్డు గురికి గ్రామాల లైన్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ నిజముద్దీన్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

శ్రీరంగపురంలో చేపల చెరువు వేలం

వేలం వేస్తున్న మత్స్యశాఖ అభివృద్ధి అధికారులు

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

- పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తాం
- లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ రామానందన్, ఈఓ నరసింహమూర్తి

లేపాక్షి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

లేపాక్షి శ్రీదుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో శనివారం నుండి నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను పూర్తి చేశామని లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గతంలో కంటే ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఐదు రోజులపాటు నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తామన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పలు రకాల పూజలను నిర్వహిస్తామని ఆ సమయంలో భక్తులకు, పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. 15న మహాశివరాత్రి, 16వతేదీన రథోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తుల రావడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమయానుకూలంగా ఆలయ అర్చకులు ఆయా పూజలు నిర్వహిస్తారన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్థానికులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను నిర్విఘ్నంగా పూర్తి చేయాలన్నారు. వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఉత్సవ సమయంలో అన్నదాన కార్యక్రమాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నరసింహమూర్తి, ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్‌కుమార్, పురావస్తు శాఖ సహాయకులు రాము, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో ఘనంగా ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర స్థాయి శిక్షణా మహాభియాన్

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

బిజెపి శిక్షణా తరగతులలో పాల్గొన్న దుర్గం నాయకులు

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి శిక్షణా మహాభియాన్ విజయవాడ నగరంలో ఘనంగా ప్రారంభమైంది. పోలింగ్ బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్తకు సిద్ధాంత పరమైన అవగాహనతో పాటు కార్యాచరణ పరమైన నైపుణ్యాలను అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం, పార్టీ సంస్థాగత బలోపేతానికి కీలకంగా నిలుస్తోంది. భారతీయ జనతా పార్టీ చేపట్టిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026 రాష్ట్ర స్థాయి కార్యశాల, విజయవాడలోని ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివప్రకాష్, దక్షిణాది రాష్ట్రాల ప్రశిక్షణ మహాభియాన్ ఇంచార్జి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ప్రశిక్షణ మహాభియాన్ కన్వీనర్ దయాకర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ ప్రతినిధులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంత పురం జిల్లా నుంచి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవి రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కవితా శర్మా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. కార్యకర్తలు సమన్వయంతో, క్రమశిక్షణతో పని చేస్తే రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీని ప్రజల మరింత చేరువ చేసేందుకు ఈ శిక్షణా మహాభియాన్ కీలక పాత్ర పోషిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

ప్రశాంతంగా ముగిసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు

ఎన్నికల నిర్వహణ అధికారి న్యాయవాది నరేందర్ రెడ్డి

పెనుకొండ ఫిబ్రవరి13 (ప్రభాతవార్త)

మాట్లాడుతున్న ఎన్నికల నిర్వహణ అధికారి న్యాయవాది నరేందర్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు పెనుకొండలో ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల నిర్వహణ అధికారి న్యాయవాది నరేందర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం పెనుకొండ పట్టణంలోనీ న్యాయవాదులకు కోర్టు ప్రాంగణము నందు ఎన్నికలను నిర్వహించడం జరిగింది. ఎన్నికల పోలింగ్ ఉదయం10గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. పెనుకొండ కోర్టు నందు న్యాయవాదులుగా పనిచేస్తూ ఓటు హక్కు కలిగిన 69మందిలో 65 మంది వరకు తమ ఓటును వినియోగించుకున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారి న్యాయవాది నరేంద్రరెడ్డి మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ అధికారి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ఈ ఎన్నికలలో న్యాయవాదులు ఎం భాస్కర్ రెడ్డి, జి.మదన్మోహన్ రెడ్డి, సి.ఆర్.నాగార్జున, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథ్, శివారెడ్డి, ఆర్.శ్రీకాంత్ రెడ్డి, మల్లిరెడ్డి, అబూబకర్, ధర్మేంద్రరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎం.శ్రీనివాసులు, ఆసిఫ్, నాగరాజు, దయానందరెడ్డి, కే.జయకల, శివశర్మ, వై.లక్ష్మీనారాయణ, జి.లక్ష్మీనారాయణ, డి.శ్రీనివాసులు, మోహన్ నాయక్, కృష్ణమూర్తి, నాగేశ్వరి, బి.శ్రీరాములు, విశ్వనాథ్ నాయక్, రాజేష్ నాయక్, వినోద్ నాయక్, సుబ్రహ్మణ్యం, ఆర్.నాగిరెడ్డి, జావేద్ హుస్సేన్, మహిళా న్యాయవాదులు సాయిప్రేమా రెడ్డి, కోమల, మాధవి, ఆశాలతారెడ్డి, ప్రత్యూష, పుష్పలత, సుచిత్ర, జూనియర్ న్యాయవాదులు జి.ప్రకాష్ కుమార్, కిరణ్ కుమార్, పవన్ కుమార్, నవీన్ కుమార్, అశోక్ కుమార్, గంగునాయక్, తదితరులు పాల్గొన్నట్లు న్యాయవాదులు తెలిపారు.

బెలుగుప్ప, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో శ్రీరంగపురం గ్రామంలో శుక్రవారం పిఎబిఆర్ అధికారి పెద్ద బాబునాయక్, చేపల చెరువు ఛైర్మన్, మాజీ ఎంపిటిసి శివ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో బూదివర్తి గ్రామానికి చెందిన జి.రామాంజినేయులు వేలం పాటలో 53వేలకు పాడాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తిప్పేస్వామి, విఆర్ఓ శ్రీరాములు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు కమిటీ ఏర్పాటు

-11 మంది సభ్యులతో కమిటీకు ప్రభుత్వం ఆమోద ముద్ర

-రాయంపల్లి రేగటి నాగరాజుకు బోర్డు ఛైర్మెన్ పదవి లాంఛనమే

రేగటి నాగరాజు (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోగల ప్రసిద్ధ పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు కమిటీ ఎట్టకేలకు ఏర్పాటైంది. 11 మంది సభ్యులతో కూడిన కమిటీను ఖరారు చేస్తూ ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రెటరీ డా॥ఎం.హరిజవహర్‌లాల్ ద్వారా శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కమిటీ సభ్యులుగా రాయంపల్లి రేగటి నాగరాజు, అమ్మలదిన్నె చంద్రమౌళి, వి.ధనుంజయ ఆచారి, వి.చావలిబాయి, బొల్లినేని పద్మాక్షి, మంగల చిన్న నారాయణప్ప, బోయ ఎర్రమ్మ, దబ్బర మాధవి, కురుబ ఇందిరమ్మ, ఎం.రామక్రిష్ణ, బి.రాములమ్మలతోపాటు ఎక్స్ అఫిషియో సభ్యులుగా అర్చకులు ఎ.ద్వారకనాథాచార్యులతో కూడిన కమిటీకు ఆమోదముద్ర లభించింది. త్వరలో ఛైర్మెన్ కోసం ఎన్నిక నిర్వహించి కమిటీతో ప్రమాణం చేయించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా రాయంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రేగటి నాగరాజు ఛైర్మెన్‌గా ఎన్నిక లాంఛనం కానుంది.

శ్రీ కాటికోటేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొనండి

ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు

నేటి నుంచి చిల్లవారిపల్లి కాటి కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఫిబ్రవరి 13 తాడిమర్రి (ప్రభాతవార

డ్రోన్ కెమెరాలతో పోలీస్ క్వార్టర్స్ పరిశీలన

పోలీస్ క్వార్టర్స్ పరిశీలించిన పోలీసు అధికారులు

నార్పల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నార్పలలోని స్థానిక పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని, శిథిలావస్థలో ఉన్న పోలీసు క్వార్టర్స్ భవనా లను శుక్రవారం సాయంత్రం ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ప్రత్యేక పోలీసు బృందం పరిశీలించింది. నిరుపయోగంగా శిథిలావస్థకు చేరిన పాత పోలీస్ స్టేషన్ పోలీస్ క్వార్టర్స్ భవనాల ను డ్రోన్ కెమెరాతో పరిశీలించారు. పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని పోలీస్ క్వాటర్స్ భవనాలను పడగొట్టి ఆప్రాంతంలో నూతన భవనాలు నిర్మాణానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పోలిస్టేషన్ ప్రాంతంలో ఎస్ ఐ క్వాటర్స్ ను, అందులో భాగంగానే పోలిస్టే షన్ క్వాటర్ ప్రాంతం సిబ్బంది గదులను నిర్మించుటకు చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. పాత పోలీస్ స్టేషన్, పోలీసు క్వాటర్ పరిసరాలు పోలీస్ క్వార్టర్స్ భవనాలను డ్రోన్ కెమెరా ద్వారా చిత్రించి ఉన్నతాదికారులకు పంపుతున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. డ్రోన్ కెమెరాతో పాత పోలీస్ స్టేషన్ పోలీస్ క్వార్టర్స్ భవనాలు పరిశీలన చేసారు.. ఈ కార్యక్రమంలో నార్పల వీఆర్వో శివరాం స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ఎం.గోపాల్..

గార్లదిన్నె,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామంలో శుక్రవారం బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ ఎం. గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, బాల్యవివాహాలు సమాజానికి శాపమని, వాటి వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. బాల్యవివాహాల నివారణకు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చే యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు, యువతకు అవగాహన కల్పిస్తూ బాల్యవివాహాలు జరగకుండా తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం ఎంపిడిఓ గ్రామంలో ఇంటింటి చెత్త నిర్వహణను పరిశీలించారు. చెత్తను వేరు వేరుగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని, గడువు లోగా ఇంటి గుత్తలు కట్టించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్ర మంలో ఐసీడిఎస్ సూపర్ వైజర్ విష్ణు వర్ధిని,పంచాయతీ కార్యదర్శి రామ్మో హన్ రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యక ర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

మూసివేత దిశగా ఆర్డిటి హాస్పిటల్స్

(మొదటి పేజీ తరువాయి) బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రిలో 300 బెడ్స్‌ను ఏర్పాటు చేసి రేయింబవళ్లూ డాక్టర్లు, వైద్య సిబ్బంది చేసిన సేవలు వర్ణించ లేనివి. 300 బెడ్స్‌లో దాదాపు 10వేల కరోనా పాజిటివ్ వచ్చిన పేషంట్లకు చికిత్సలు నిర్వహించారు. ఇప్పుడుకూడా బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో కరోనా సమయంలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడిన రోగులు ఆర్డిటి ముఖ్యులను, డాక్టర్లను, సిబ్బంది చేతులెత్తి మొక్కుతుంటారు. ఆర్డిటి ఆసుపత్రి లేకపోతే మేము ఈ భూమి మీద ఉండేవారము కాదని, మా బంధువులు, పిల్లలు కూడా చూడలేని పరిస్థితుల్లో కరోనా సమయంలో ఆర్డిటి ఆసుపత్రి వారు అన్ని వారై చూసుకున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. కరోనా సమయంలో బత్తలపల్లి ఆర్డిటి అందించిన సేవలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పెద్దలు కూడా అప్పట్లో ప్రశంసించారు. ఇలాంటి ఎన్నో సేవలు అందించిన ఆర్డిటి ఆసుపత్రుల మనుగడ కోసం ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ పునరుద్దరించకపోడం వల్ల నిధుల లేమితో ఆర్డిటి సంస్థ ఆసుపత్రులను రోజువారి నిర్వహించడం కష్టంగా మారిపోతోంది. అక్కడక్కడ కళ్యాణదుర్గం రాయదుర్గం ప్రాంతంలో గతంలో ఆర్డిటి లోకల్ ఫండ్స్ ద్వారా కొనుగోలు చేసిన ఆర్డిటి భూములను అమ్మి ఆసుపత్రి నిర్వాహణకు ఖర్చు చేసేందుకు ప్రయత్నాలు చేసినట్లు తెలియవచ్చింది. ఆర్డిటి ఆసుపత్రుల నిర్వహణకు ఏడాదికి 80 నుంచి 100 కోట్ల దాకా ఖర్చు అవుతుందని అంచనా. ఇంత భారీ ఎత్తున ఖర్చు చేసేందుకు అవసరమయ్యే నిధులు రాకపోవడంతో ఆర్డిటి ఆసుపత్రులను ఫిబ్రవరి నెలాఖరు వరకు అతి కష్టం మీద నడిపి ఆ తర్వాత బంద్ చేయాలన్న ఆలోచనలో ఆర్డిటి సంస్థ యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా ఆర్డిటి సంస్థను కాపాడుకుంటాము..ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను పునరుద్దరించేలా కేంద్రాన్ని ఒప్పిస్తామని కూటమి ప్రభుత్వంలోని నేతలు, ప్రజా ప్రతినిధులు మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రకటనలు ఇస్తున్నప్పటికీ ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ పునరుద్దరణ ఫైల్ ముందుకు సాగక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ పరిస్థితిపై గ్రామీణ ప్రాంతాల్లోని పేద వర్గాల్లో అసంతృప్తి, ఆక్రోశం, నివురు గప్పిన నిప్పులా ఉంది. ఇప్పటికైనా అన్ని కోణాల్లో పరిశీలించి కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను రెన్యూవల్ చేసి ఆర్డిటి సంస్థను, ఆర్డిటి ఆసుపత్రి సేవలను కొనసాగించే విధంగా ఆదుకుంటారని ఆశిద్దాం.

హోల్ తెచ్చిన తంటా... .రెవిన్యూ లోరచ్చ రచ్చ..!!..

హక్కులు మావేనంటూ వివరిస్తున్న వెంకటేష్.

(మొదటి పేజీ తరువాయి) మధ్య తీవ్ర చర్చకు దారితీసాయి.

తాసిల్దార్ అనుమతితోనే డిజిటల్ సిగ్నేచర్ ఇచ్చా... కంప్యూటర్ ఆపరేటర్.

విఆర్ఓ తయారుచేసిన రిపోర్టు ఫైలుపై తాసిల్దార్ సంతకం పెడుతూ ఈ భూమికి సంబంధించి డిజిటల్ సిగ్నేచర్ ఇవ్వాలని లికిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేసిన అనంతరమే నేను డిజిటల్ సిగ్నేచర్ ఇవ్వడం జరిగిందని పై అధికారి అనుమతులు లేకుండా చేయలేదని కంప్యూటర్ ఆపరేటర్ వివరణ ఇచ్చారు. అయితే నేపథ్యంలో డిజిటల్ సిగ్నేచర్ ద్వారా భూమి రిజిస్ట్రేషన్ అయిన ఆ భూమిని మరో మరో హోల్డ్ లో పెడతానని తాసిల్దార్ ఒక వర్గానికి హామీ ఇచ్చి పంపిన కొద్దిసేపటికి భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులు తాసిల్దార్ కార్యాలయం చేరుకొని మాకు హక్కు ఉన్న మేరకు రెవిన్యూ అధికారులకు అన్ని రికార్డులు సమర్పించామని వాటి మీదకే డిజిటల్ సిగ్నేచర్ ఇవ్వడం జరిగిందని, కొందరు వ్యక్తులు ఆ భూమిని కాజేసేందుకు కుట్రలు పన్ని రెవిన్యూ అధికారులను వివాదంలోకి లాగుతున్నారని ఇప్పుడు సైతం మా రికార్డులన్నీ తాసిల్దార్ కు సమర్పిస్తామని మాకు హక్కు లేదంటే ఆ భూమిని పూర్తిగా వదిలేస్తామని ఈ భూమిపై హక్కుదారులను తాసిల్దారి నిగ్గు తేల్చాలని ఆయన చాంబర్లో స్పష్టం చేశారు. అలాకాకుండా మరో మారు నూతనంగా రిజిస్టర్ అయిన భూమిని హోల్డ్ లో పెడితే మీ కార్యాలయం ముందే మేము ఆత్మహత్య చేసుకోవడానికి కూడా వెనుకాడమని సూచించారు.

నా చాంబర్లో అరిస్తే క్రిమినల్ కేసులు పెడతా...

అయితే ఈ సమయంలో తాసిల్దార్ తో వాదోపవాదములు జరుగుతున్న సందర్భంలో తాసిల్దార్ స్పందిస్తూ నా చాంబర్లో ఇలాంటి వాదో పనులు వాదనలు చేస్తే క్రిమినల్ కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించడం వివాదానికి దారి తీసింది. అయితే ఈ భూ వివాదం చిలికి చిలికి గాలి వానలా మారుతూ విలువైన భూముల రికార్డుల మార్పులు చేర్పుల విషయంలో రెవిన్యూ అధికారులు వివాదాలు మూటకట్టుకోవడం భవిష్యత్తులో వారి విధి నిర్వహణలో ఎలాంటి సంఘటన చోటు చేసుకుంటాయో నని పలువురు చర్చించుకుంటున్నారు.

శివరాత్రి పండుగను పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు

- స్వామివారికి నేరుగా భక్తులే అభిషేకాలు నిర్వహించే కార్యక్రమం - భక్తాదులు పాల్గొని స్వామిని దర్శించుకుని పునీతులు కండి - అధ్యక్షులు అక్కిశెట్టి బి.జయరాముడు

ధర్మకర్తల సంఘం అధ్యక్షులు అక్కిశెట్టి బి.జయ రాముడు

స్వామి వారి మూల విరాట్

ఆల యం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నగరంలోని 4వ రోడ్డులోగల శ్రీ సీతారామాంజినే, శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ రాజరాజేశ్వరి, శ్రీ జయ రామేశ్వర స్వామి దేవాలయాలలో శివ రాత్రి పండుగను పురస్కరించుకుని వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహి ంచ తలపెట్టినట్లు ధర్మకర్తల సంఘం అధ్యక్షులు అక్కిశెట్టి బి.జయరాముడు తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం 15-02-2026 మాఘ శుద్ధ త్రయో దశి ఆది వారం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ జయరామస్వామి ఆలయంలో విశేష పజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా స్వామివారికి స్వయంగా భక్తాదులే అభిషేకము చేసే భాగ్యము కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 7:00 నుంచి 9 గంటల వరకు జలా భిషేకం, పంచా మృతాభిషేకాలు, అలంకారము, 10:30 నుంచి 12:30 గంటలవరకు జలా భిషేకం, పంచా మృతాభిషేకాలు, అలంకారము ఉంటా యన్నారు. సాయంత్రం 6 గంటలకు మొదటి జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, అలంకా రముతో ముగించి, మరల రాత్రి 9:00 గంటలకు రెండవ జలాభిషేకం, పంచామృతాభిషేకాలు, అలంకారములు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇక రాత్రి 12:00 గంటలకు మూడవ జలాభిషేకము, పంచామృతాభిషేకాలు, అలంకారము ఆరోజును ముగించి, మరుసటి రోజు తెల్లవారు ఝామున 3:00 గంటలకు నాల్గవ జలాభిషేకము, పంచామృతాభిషేకాలు, స్వామి వారికి విశేష అలంకారములతో కార్యక్రమాలు ముగించి, తదుపరి మహా మంగళహారతి, తీర్థప్రసాద విని యోగం ఉంటుందని తెలిపారు. కావున భక్తాదులు స్వామికి చేసే సేవల్లో పాలు పంచుకుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

లక్ష మందిలో ఒకరికి వచ్చే అరుదైన క్యాన్సర్ కు సిమ్స్ లోశస్త్రచికిత్సవిజయవంతం

అనల్ కెనాల్ మాలి గ్నెంట్ మెలనోమా సిమ్స్‌లో విజయవంతం

మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దుకుంట వెంకటేశ్వర్‌రెడ్డి

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

సాధారణంగా లక్ష మందిలో ఒకరికి వచ్చే అరుదైన అనల్ కెనాల్ మాలి గ్నెంట్ మెలనోమా క్యాన్సర్ కు అనంతపురం సిమ్స్ ఆసుపత్రిలో ని సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ మహమ్మద్ షాహిద్ ,క్రిటికల్ కేర్ వైద్య బృందం డాక్టర్ ఏ .సంజనా, డాక్టర్,విజయ్ ,డాక్టర్‌అరుణ్ ,విజయవంతంగా నిర్వహించారు. సిమ్స్ యాజమాన్యం అందించిన వివరాల మేరకు కదిరి పట్టణానికి చెందిన 60 సంవత్సరాల నీలమ్మ గత నెల రోజులుగా మలబద్ధకం ద్వారా రక్తస్రావంతో బాధపడుతుండేవారు. మూల వ్యాధి అని ఆలోచించి గతంలో చికిత్స చేయించుకున్నారు. అయినప్పటికీ పురీషానాళం ద్వారా రక్తస్రావం తీవ్రం కావడంతో ఆమె తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ విషయమై అనంతపురంలోని బళ్లారి రోడ్ లోని రాచానపల్లె వద్ద ఉన్న సిమ్స్ ఆసుపత్రికి వచ్చి సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ మహమ్మద్ షాహిద్ ను సంప్రదించారు. పేరెక్టల్ పరీక్ష, అలానే కొలనో స్కోపీ పరీక్ష ద్వారా అనల్ కెనాల్ మాలి గ్నెంట్ మెలనోమా ఉన్నట్లు తేలిందని,క్యాన్సర్ ఉండడం వల్ల శస్త్రచికిత్స చేస్తేఫలితాలుగణనీయంగామెరుగుపడవచ్చునని ఈ రకమైన శాస్త్ర చికిత్సలకు మంచి గ్యాస్ట్రో సర్జరీ విభాగం మాత్రమే కాకుండా ఈ సర్శిష్ట శాస్త్ర చికిత్స సమయంలోనిర్వహించడానికి చాలా మంచి క్రిటికల్ కేర్ బృందం ఉన్న ఏకైక ఆసుపత్రి సిమ్స్ లొ ఉన్నారని వైద్యులు రోగి నీలమ్మకు వివరించగా శస్త్ర చికిత్సకుఆమెఒప్పుకున్నారు. అనల్ కెనాల్ క్యాన్సర్ ఉండడం వల్ల శాశ్వత కొలో స్టమితో శాశ్వత కొలోస్టోమీ పూర్తి రెక్టం అలాగే అనల్ కెనాల్ ను తొలగించడానికి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు చెప్పారు .చికిత్స చేయకుండా వదిలేస్తే అడ్డంకులు మరింత పెరిగి ప్రాణాం తక సమస్యలకు దారితీస్తాయి అని చెప్పారు. అందువల్ల పెద్ద ప్రేగుల లోని క్యాన్స ర్,విభాగాన్నితొలగించడానికి వైద్యులు అబ్డోమినో పెరినీల్ రిసెక్షన్ సర్జరీ అనే శాస్త్ర చికిత్స చేశారు. పేగులోని మిగిలిన భాగాన్ని శాశ్వత కొలోస్టమిగా (కోలోస్టోమీ) బయటకు తీసుకొచ్చామని డాక్టర్ షాహిద్ చెప్పారు.శాస్త్ర చికిత్స అనంతరం వైద్యులు రోగికి రెండు రోజుల తర్వాత ఆహారం తీసుకో వడం ప్రారంభించారు. 10 రోజులు లో డిశ్చార్జ్ చేసారు అని డాక్టర్ షాహిద్ చెప్పరు. యునైటెడ్ స్టేట్స్ నేషనల్ క్యాన్సర్ డేటాబేస్ ప్రకా రం మాలి గ్నెంట్ మెలనోమా ఎక్కువగా కనిపించే ప్రదేశం చర్మం , కన్ను రెండవ స్థానంలో , పెద్ద పేగు మూడో స్థానంలో ఉంది . అనల్ కెనాల్ మెల నోమా అన్ని కొలెరెటల్ క్యాన్సర్లలో 0.5 మరియు అన్ని ఆసన కాలువ క్యాన్సర్లలో 1 ఉంటుంది అని డాక్టర్ షాహిద్ తెలియజేశారు. సకాలంలో శస్త్ర చికిత్స చేయడం ద్వారా ముఖ్యంగా ప్రభావితమైన అన్ని సోషరస కనుకలను తొల గించినప్పు డుఫలితాలను గణనీయంగా మెరుగు పడవచ్చునని డాక్టర్ షాహిద్ పేర్కొన్నా రు. ఈ రకమైన సంక్లిష్ట శస్త్ర చికిత్స విజయవంతం కావడం జరిగిం దని,మొదటి రివ్యూ కి సంతోషంగా వచ్చినప్పుడు నీలమ్మకు ఆసుపత్రి యాజ మాన్యం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.అశ్వత్ రెడ్డి డాక్టర్ జి.స్వరూప్ రెడ్డి సమగ్ర సంరక్షణయొ క్కప్రా ముఖ్యతను తెలియ చేశారు. క్యాన్సర్ రోగులకు శాస్త్ర చికిత్సలు అందించే సిమ్స్ ఆసుపత్రినిఅనంతపురం పట్టణంలో అందుబాటులోకి తీసుకురావడం ఎంతో నైపుణ్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు.

డిగ్రీ కాలేజీలో మానవ గుండె వైఫల్యం పరమాణు ఆధారం అన్న అంశం పై అవగాహన

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజీలో కెరీర్ డెవలప్‌మెంట్ సెల్ (సిడిసి) ఆధ్వర్యంలో శుక్రవారం మానవ గుండె వైఫల్యంపరమాణు ఆధారం అన్న అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారని ప్రిన్సిపాల్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరుకు చెందిన ప్రొఫెసర్ రవి సుందరేశన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రవి సుందరేశన్ మాట్లాడుతూ..గుండె వైఫల్యం అంటే ఏమిటి, గుండె వైఫల్యం రకాలు మరియు జీవనశైలి మార్పులతో రోజువారీ మార్పులలో గుండె వైఫల్యాన్ని ఎలా నివారించాలో తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ డా. కె.పి.వెంకటేశ్వరరావు, సభ్యులు శాంతి, శారద, శివ ప్రసాద్ రెడ్డి, జైను బేగం, సురేంద్ర, యోగేశ్వర్, జీవశాస్త్ర విభాగ అధ్యాపకులు బి.సాయి రామలింగ రెడ్డి, మాధవి, లలిత, అధ్యాపకులు అరీఫ్ భాష, రసూల్, రేష్మా, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చడంలో సహకరించిన కళాశాల ప్రెసిడెంట్ పి.వి.రమణారెడ్డి, సెక్రటరీ కె.నిర్మలమ్మ, కరెస్పాండంట్, పిఎల్ఎన్ రెడ్డికు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం పై సమీక్ష సమావేశం

ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్న ఎంపీడీవో సాల్మన్

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బుక్కరాయసముద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాల్మన్ అధ్యక్షతన మండల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంనకు వైద్యాదికారి స్వాతిలక్ష్మి,వినోద్‌కుమార్,మండల ఎడ్యుకేషన్ అధికారి నవీద,లింగానాయక్,ఐసిడిఎస్ సూపర్వైజర్ కౌసల్య పాల్గొన్నారు.ఈ సందర్భంగ వైద్యాదికారి స్వాతిలక్ష్మి మాట్లడుతూ ఈ నెల 17 వ తేదిన మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రల్లో 1 నుండి 5 సంవత్సరం పిల్లలకు,అలాగే ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలలు,కళాశాలలందు 6 నుండి 19 సంవత్సరం పిల్లలకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయబడును.ఆ రోజు ఎవరైయి గైర్హాజరైన వారికి తిరిగి 24వ తేదీన వేయడం జరుగుతందన్నారు.మండల వ్యాప్తంగా 15,752 మంది పిల్లలకు ఆల్బెండజోళ్ళు మాత్రమే వేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి సాల్మాన్ ద్వారా మాత్ర లు పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా 17న తమ పాఠశాల యందు మధ్యాహ్నం భోజనం తరువాత పిల్లలందరికి వేయాలని సూసించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మోహన్ రావు, మోహన్‌బాబు,పిహెచ్ఎన్ సుజాత,సూపరన వైజర్స్ విజ యలక్ష్మి, సత్యనారా యణ శాస్త్రి,హెల్త్ అసిస్టెంట్ ధనుం జయ తదితిరులు పాల్గొన్నారు.

హాల్‌టికెట్లను ఇవ్వనట్లైతే కఠిన చర్యలు

- కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఈ నెల 23.02.2026 తేది నుండి జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరి పరీక్షల హాల్ టికెట్లు సైట్ బిఐఈ.ఎపి.జిఓవి.ఇన్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి హాల్ టికెట్లు పంపిణీ చేయవలసినదిగా కార్యదర్శి, ఇంటర్మీడియట్ విద్యామండలి, ఆంధ్రప్రదేశ్ వారు తెలియజేశారు.

ఏదైనా ప్రైవేట్ జూనియర్ కళాశాల విధ్యార్థులకు హాల్ టికెట్లు ఎవ్వకున్నట్లైతే ఆ కళాశాలపై కఠిన చర్యలు తీసుకొనబడునని, విద్యార్థులు మన మిత్ర (వాట్సప్ గవర్నెన్స్) 9552300009 నెంబరుకు నేరుగా వాట్సప్‌లో హై అని టైప్ చేసి విద్యార్థులు హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకొనవచ్చునని, అలాగే ఈ హాల్‌టికెట్ పై సంబంధిత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకుండా కూడా విద్యార్థులు పరీక్షలకు హాజరుకా వచ్చునని కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, ప్రాంతీయ పర్యవేక్ష ణాధికారి యం.వెంకటరమణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పరీక్షల తేదీలు మారాయ్ : ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిబ్రవరి 24 నుంచి పరీక్షలు ప్రారంభం అవుతాయి. మార్చి 24వ తేదీ వరకు ఆయా తేదీల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. అయితే మార్చి 3న జరగాల్సిన సెకం డ్ ఇయర్ మ్యాథ్‌మెటిక్స్, సివిక్స్ పేపర్లు మార్చి 4కి మార్చారు. అలాగే మార్చి 20న జరగాల్సిన ఫస్ట్ ఇయర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లాజిక్ పేపర్లు మార్చి 21కి మార్చింది. ఈ మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీలు గమనించాలని బోర్డు సూచించిందన్నారు. మార్చి 3న హోలీ, మార్చి 20 రంజాన్ పండగ సెలవుల నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టం చేసింది. మిగిలిన పరీక్షలు యథాతథంగా గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని వెల్లడించారు.

విద్యార్థులకు ఆల్ బెండ జోల్ మాత్రలు పంపిణీ - ఎంపిడిఓ భాస్కర్

ఎంపిడిఓ భాస్కర్‌కు ఆల్ బెండజోల్ మాత్రలు ఇస్తున్న దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఈ నెల 17వ తేది నుంచి మండలంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలో ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ నుళిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల స్థాయి కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. పాఠశాలలకు గైర్హాజరై మాత్రలు వేసుకోని వారికి ఇఈ నెల 24వ తేదిన తిరిగి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నుళి పురుగుల వలన పిల్లల్లో కలిగే వివిధ రకాల ఆరోగ్య సమస్యలు, రక్తహీనత గురించి తెలిపారు. ఇప్పటికే అన్ని విద్యా సంస్థలకు, అంగన్వాడీ కేంద్రాలకు ఆల్ బెండజోల్ మాత్రలు అందజే యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 నరసింహరాజు, ఎంఈఓ-2 శివ ప్రసాద్, ఏపిఓ భాగ్యలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నేడు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ జిల్లా పర్యటన

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ పర్యటించనున్నారు. ఈనెల 14వ తేదీన ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి శనివారం ఉదయం 10 గంటలకు అనంతపురం నగరంలోని ఆదర్శనగర్‌లో ఉన్న మారెమ్మ టెంపుల్‌ను షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ సభ్యులు సందర్శించనున్నారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆత్మకూరు మండలంలోని ముదిగుబ్బ తండాలో పర్యటించనున్నారు. తదనంతరం మధ్యాహ్నం 1 గంటకు అనంతపురం రూరల్‌లోని కురుగుంట సేవాలాల్ కాలనీలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు పర్యటించి, 2 గంటలకు ఎస్టీ అసోసియేషన్‌లతో సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఇతర అనుబంధ శాఖల జిల్లా అధికారులతో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం 04:30 గంటలకు గుత్తి మండలంలోని సేవాగడ్‌కు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు అక్కడికి చేరుకుంటారు. సేవాగడ్ నుంచి 06:30 గంటలకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు బయలుదేరి హైదరాబాద్ వెళ్తారు.

జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదలను ప్రకటించిన బ్లెండర్స్ ప్రైడ్

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

భారతదేశపు ప్రీమియం విస్కీ విభాగంలో నాయకునిగా ఉన్న బ్లెండర్స్ ప్రైడ్, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదలను గర్వంగా ప్రకటించింది. ఒక నిజమైన, విలక్షణమైన అనుభవాన్ని సృష్టించడానికి ఆకర్షణీయమైన నలుపు రంగు అందాన్ని దిగ్గజపు బ్లెండర్స్ ప్రైడ్ బ్లెండ్‌తో కలిపిన లిమిడెట్ ఎడిషన్ ఇది. పెర్నాడ్ రికార్డ్ ఇండియా సిఎంఓ దేబాశ్రీ దాస్ గుప్తా మాట్లాడుతూ.. పాన్ ఇండియా విడుదల కోసం ప్రణాళిక చేయబడిన, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకమైన స్టోర్స్‌లో మాత్రమే లభిస్తోందన్నారు.

పార్టీకి కష్టపడ్డాం పదవుల్లో కనుకరించండి

పల్లా శ్రీనివాసరావు ను కలిసిన జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు.

రాష్ట్ర అధ్యక్షుడు పల్లాను కలిసిన శిరీశాల రాంబాబు.

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి చాలా కష్టప

04ATP13_04ATP13.qxd 13-02-2026 PM 10:55 Page 1

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి
- అసెంబ్లీ సమావేశాలు వీక్షించడానికి వచ్చిన విద్యార్థులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే రాజకీయ చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళి, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విద్యా ర్థులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావే శాలను వీక్షించడానికి అసెంబ్లీకు వచ్చిన ప్రసాదంపాడు వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. విద్యార్థుల్లో రాజకీయ చైతన్యం, సమాజం, సమస్యలపట్ల అవగా హన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా అన్నారు.

ప్రసాదంపాడు వివేకానంద పబ్లిక్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

పుట్టపర్తి నియోజకవర్గ రోడ్లు వంతెన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించండి
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రహదారులు బాగున్నప్పుడే గ్రామాల్లోని ప్రజలు మెరుగైన జీవనశైలిని పొందుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ఎంతో దోహదపడతాయని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో రహదారుల నిర్మాణం తో పాటు వంతెన నిర్మాణం చేపట్టేందుకు తగిన నిధులు ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి చేయూత నివ్వాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా డిప్యూటీ సీఎం గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా తన లేఖ ద్వారా ప్రత్యేకంగా విన్నవించారు.

పుట్టపర్తి నియోజకవర్గం లోని ఓడి చెరువు మండలం సున్నంపల్లి గ్రామం వద్ద సోమావతి నదిపై గత నాలుగేళ్ల క్రితం వర్షాలకు వంతెన తెగిపోయి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఉందని ప్రభుత్వం స్పందించి ఈ వంతెన నిర్మాణానికి రూ 3కోట్ల 90 లక్షలు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అదేవిధంగా కొత్తచెరువు మండలం గోరంట్లపల్లి వద్ద ప్రజల రాకపోకలకు చిత్రావతి నదిపై రోడ్డు నిర్మాణంతో పాటు వంతెన నిర్మాణానికి రూ.4 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. పుట్ట పర్తి మున్సిపాలిటీ పరిధిలోని రాయ లవారిపల్లి గ్రామానికి వెళ్లే చిత్రావతి నదిపై నిర్మించిన వంతెన భారీ వర్షా లకు పూర్తిగా తెగిపోయిం దని దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరా యం ఏర్పడిందని గుర్తు చేశారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నల్లమాడ మండలం కొత్తపల్లి తండా నుంచి గంగమ్మ ఆలయం వరకు రూ.90లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ , సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల సన్నద్ధత, పరీక్షా కేంద్రాల ఏర్పాటు, ప్రశ్నా పత్రాల భద్రత, పోలీస్ బందోబస్తు, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సానుకూల ప్రజా అవగా హన కార్యక్రమాలు , ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్ అప్‌లోడ్, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపు, శాఖల వారీగా సమాచారాన్ని సమయానుకూలంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి శాఖ అంశాలు, కోర్టు భవనాల నిర్మాణ స్థలాల ఎంపిక, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో స్థల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు.

వీసీ లో పాల్గొన్న కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, జెసి మౌర్య భరద్వాజ్ లు దృశ్యం

భక్తి శ్రద్ధలతో మారెమ్మ విగ్రహ ప్రతిష్ట
- ప్రతిష్ట ఉత్సవాలలో పాల్గొన్న ఎంపి పార్థసారథి, పరిటాల శ్రీరామ్, కర్ణాటక మాజీ మంత్రి వెంకటరమణప్ప

రామగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని నసనకోట పంచాయితీ కొత్తగిరి (ఎగువపల్లి) మారెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టోత్సవానికి హిందూపురం ఎంపి బికె.పార్థసారథి, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, కర్ణాటక మాజీ మంత్రి వెంకటరమణప్పతోపాటు పలువురు హాజరయ్యారు.

ఉదయం ప్రాత:కాల అర్చనలు, నవగ్రహ, బోమాదులు, విగ్రహస్థాపన, ప్రాణప్రతిష్ట, కుంభాభిషేకం, విశేష అలంకారం, గోదర్శనం, జ్వాలాదర్శనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టకు వెంకటాపురం, నసనకోట, గంగంపల్లి, కొత్తగాదికుంట, దుబ్బార్లపల్లి, పేరూ రు తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులను సాదరంగా ఆహ్వానించి శా లువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్ య్రమాన్ని చేపట్టారు. అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకునేందుకు వేలాదిగా వచ్చారు. కొత్తగేరికి చెందిన పరిటాల సుధాకర్‌తోపాటు గ్రామస్తులు అక్కడ ఎలాంటిలోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేశారు.

ప్రతిష్టించబడిన మారెమ్మ విగ్రహం

అతిదులను ఆలయం వద్ద సన్మానిస్తున్న ఎగువపల్లి గ్రామస్తులు

పరిటాల శ్రీరామ్‌కు స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

గుత్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఉన్న బంజారాల ఆరాధ్య దైవం, మండలంలోని చెర్లోపల్లి గ్రామంలోని సేవాఘడ్‌లో వెలసిన శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్, జగదాంబమాత ఆలయంలో మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవ కలశ, సహస్ర అర్చనలు, కుంకు మార్చన, సహస్ర దీపాంకరణ, తదితర పూజలను ఆలయ ప్రధానార్చకులు మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా అభిషేకాలు, అర్చనలు గావించారు. సేవాలాల్ మహారాజ్ జన్మ స్థలం అయిన సేవాఘడ్‌లో గత 25 సంవత్స రాలుగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. జాతిని మేల్కొలిపే విధంగా ఆయన చేసిన బోధనలు, తండాలలో విస్తృతంగా పర్యటించి వారిని చైతన్య పరిచారు. జయంతి వేడుకలు పురస్కరించుకొని దేశవ్యాప్తంగా తరలివచ్చిన భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. కాగా శనివారం, ఆదివారం ఈ ఉత్సవాలు కొనసాగ నున్నాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో ఆకర్షణీ యంగా అలంకరి ంచారు. ఈ కార్యక్ర మంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ అధ్యక్షులు జగన్నాథరావు, ఉపాధ్యక్షులు కేశవనాయక్, కార్యదర్శి అశ్వర్థ, సభ్యులు నాయక్, వెంకట రమణనాయక్, మోతిలాల్ నాయక్, నాయకులు శివకు మార్, శ్రీనివాసు లునాయక్, మల్లికార్జున నాయక్, బాలాజీ నాయక్, రవీంద్ర నాయక్, తదితరు లు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐ సురేష్‌బాబు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

సేవాలాల్ మహారాజ్‌కు పూజలు చేసిన దృశ్యం

జగదాంబమాతకు ప్రత్యేక పూజలు చేసిన దృశ్యం

పవర్‌బ్యాంక్‌లతో కండక్టర్లకు విధులు సులభతరం - జిల్లా ప్రజా రవాణాధికారి శ్రీలక్ష్మి

అనంతపురం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పవర్‌బ్యాంక్‌లు వల్ల విధుల్లో వున్న కండక్టర్లకు టికెట్లు పంపిణీ సులభతరంగా వుంటుందని జిల్లా ప్రజా రవాణాధికారి (ఆర్టీసి) శ్రీలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కార్యాలయంలో కండక్టర్లకు పవర్‌బ్యాంక్‌లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత విధుల్లో వున్న కండక్టర్లు, టిమ్ ఆపరేట్ చేసే డ్రైవర్లు మార్గమధ్యలో టిమ్ మిషన్ చార్జింగ్ అయిపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్టా రాష్ట్ర ఉన్నతాధికారులు గుర్తించి ప్రతి ఒక్కరికి పవర్‌బ్యాంక్‌లు అందజేయడానికి చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు 717 పవర్‌బ్యాంక్‌లు వచ్చాయని, వాటిని ప్రతి ఒక్కరికి అందజేస్తామ న్నారు. వీటి ద్వారా వెహికల్ ట్రాకింగ్, అధిక టికెట్లు ఇవ్వడానికి అనువుగా వుంటుందన్నారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రా ఫిక్) నందని, ఎస్టిఐ నాగార్జున, ఏఎంఎఫ్ సాయిప్రసాద్, రీజనల్ కోర్ గ్రూప్ సూపర్‌వైజర్ రామకృ ష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గజ్జల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవర్‌బ్యాంక్‌లను అందజేస్తున్న జిల్లా రవాణాధికారి శ్రీలక్ష్మి తదితరులు

పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి ప్రజలు సహకరించాలి
-ఇంజనీరింగ్, రెవెన్యూ సమీక్షలో కమిషనర్ జస్వంతరావు విజ్ఞప్తి

అనంతపురం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నగర ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంత్‌రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక నూతన కౌన్సిల్ సమావేశపు హాలులో ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటి కమిషనర్ అంజయ్య, సూపరింటెండెంట్ ఇంజనీరు రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షాకీర్, చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు లక్ష్మిదేవి, సుజాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో బకాయి వున్న పన్నుదారులు సకాలంలో చెల్లించాలని కోరారు. సచివాలయాల పరిధిలో వున్న సిబ్బంది ఇంటింటికి వెళ్లి మంచిగా మాట్లాడి, ప్రస్తుత పరిస్థితులను వివరించి పన్నులు చెల్లించేలా చూడాలన్నారు. ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని, స్పెషల్ డ్రైవ్‌తో వసూళ్లను వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. పన్నుల వసూళ్ల వేగవంత ప్రక్రియకు ఆయన దిశా నిర్దేశం చేస్తూ, ఏవైనా సమస్యలు వుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సిబ్బందికి హెచ్చరించారు. ఈ సమావేశానికి డిఈలు, ఏఈలు, అమినిటీస్, సచివాలయ అడ్మిన్‌లు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు, ఫిట్టర్లు హాజరైయ్యారు.

పన్నుల వసూళ్ల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ జస్వంతరావు, హాజరైన అధికారులు

వేసవిలో తాగునీటి సమస్య పొంచి ఉంది.. పరిష్కరించండి
- అసెంబ్లీలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో తన వాణి వినిపించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో జీరో అవర్‌లో ఎమ్మెల్యే సునీత అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లో నెలకొన్న తాగునీటి సమస్య గురించి ప్రస్తావించారు. 2 మండలాల్లో సుమారు 50 గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జనాభాకు ఇప్పుడు వస్తున్న నీరు సరిపోవడం లేదన్నారు. అందుకే ప్రభుత్వం 90కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో పీఏబిఆర్ నుంచి తాగునీటి పైప్ లైన్, ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారన్నారు. మెయిన్ పైప్ లైన్ అనంతపురం వరకు పూర్తి అయిందని.. ఇంకా కొంతవరకు పనులు చేయాల్సి ఉందన్నారు.

పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయకపో వడం వలన పనులు ఆగిపోయాయన్నారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు ఉంటే.. వేసవిలో తాగునీటి సమస్య ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 70శా తం వరకు పనులు పూర్తయ్యా యని, వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్స్ మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ పనులు కూడా పూర్తి చేసి పై రెండు మండలాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్రాగు నీటి సమస్య ఏర్పడే గ్రామాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా నీరు రాని ప్రాంతంలో వెయ్యి అడుగులు బోరు వేసినా నీరు పడటం లేదన్నారు. ఈ పరిస్థితి గమనించి.. నీటి సమస్యపై సత్వరమే స్పందించాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి - అసెంబ్లీలో కోరిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన అంగన్వాడీ కేంద్రాలు పున:నిర్మించడానికి కొత్త భవనాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రాష్ట్ర బడ్జెట్ సమావేశం సందర్భంగా అంగన్వాడీ పాఠశాల గురించి జరిగిన చర్చలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడు తూ.. 2014 -19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యం లో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రాష్ట్ర మంత్రి నారాలోకేష్ చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా 6వేల అంగన్వాడీ కేంద్రాలు నిర్మించడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం వైఫల్యం వల్ల కొత్తభవనాలు కట్టలేదని అద్దె భవనాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు కిరాయిలు చెల్లించడం లేదన్నారు. కనీసం చిన్నచిన్న మరమ్మత్తులు కూడా చెల్లించలేదన్నారు. నాడు-నేడు పనులని చెప్పి నిర్మాణాలు పూర్తి చేయకుండా నిధులు లేమిని అని సాకుతో వాటిని అసంపూర్తిగా వదిలేశారు. శింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా గత ప్రభుత్వ హ యాంలో 22 అంగన్వాడీ కేంద్రాలు అసంపూర్తిగా నిలిపివేశారని, వసతులు లేని భవనా ల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రా లను భవన యజమానులు ఎప్పుడు ఖాళీ చేయమంటారో తెలియని పరిస్థితిలో ఉందన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన అంగన్వాడీ భవనాల నిరార్మణాలను పున:ప్రారంభించేందుకు కొత్త అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. ప్రస్తుతం అన్ని స్కూళ్లల్లో మౌలిక సదుపాయాల పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేసి, అభివృద్ధికి చేయూతనందించాలని సభాపతి ద్వారా సంబంధిత శాఖ మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

అసెంబ్లీలో మాట్లాడు తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

కొత్తలేబర్‌కోడ్‌లు కార్మికులకు వ్యతిరేకం కాదు
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దుకుంట వెంకటేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నూతనంగా సంస్కరణలలో భాగంగానే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం జరుగుతోందని అవి కార్మికులకు వ్యతిరేకం కాదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దుకుంట వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్ లక్ష్యానికి కమ్యునిస్టు సంఘాలు గురువారం చేపట్టిన సమ్మె అడ్డంకిగా మారుతున్నాయని ఆయన విమర్శించారు. రాజకీయ ఉనికి కోసమే వామపక్షాలు ఇలాంటి సమ్మెలు చేపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్‌లు కార్మికుల సంక్షేమాన్ని పెంపొందించి పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి ఉద్దేశించబడినాయని ఆయన పేర్కొన్నారు. 29 క్లిష్టమైన చట్టాలను 4 కోడ్‌లుగా సరళీకరించడం వల్ల పరిశ్రమలు స్థాపించడం సులభ తరం అవుతుందని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా అమెరికా, భారత్ మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ ఒప్పందాల వల్ల రైతుల ప్రయోజనాలు ఎక్కడా దెబ్బతినవని, ఎగుమతులు పెరిగి రైతులకే మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో వికసిత్ భారత్ గ్రామ్ జీ కార్యక్రమం ద్వారా గ్రామాలను యూని ట్లుగా చేసుకుని అభివృద్ధి చేయ డం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మె సందర్భంలో దేశ ప్రధానమం త్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడమే కాకుండా శవ యాత్రలు వంటి నిరసనలు చేపట్టడం ఆక్షేపనీ యమన్నారు. గౌరవ ప్రదంగా నిరసనలు చేసుకునే హక్కు ఉన్నా అందుకు భిన్నంగా వామపక్షాలు వ్యవహరించడాన్ని కండిస్తున్నామన్నారు. వామపక్ష నేతలు అభివృద్ధి నిరోధక శక్తులుగా మారారని, వారి మాటలు జిల్లా ప్రజలు నమ్మవద్దని ఆయన సూచించారు. సమావేశంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ రామాంజినేయ ప్రసాద్, పార్టీ నాయకులు గోవర్ధన్ నాగరాజు, వెంకటేష్, తిరుమలేష్, వెంకటరమణ, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దుకుంట వెంకటేశ్వర్‌రెడ్డి

ఈ నెల 17న జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురము కలెక్టరేట్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పిల్లలకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17న చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురము నగరంలోని జిల్లా కలెక్టరేట్ నుండి ఈ ఫిబ్రవరి నెల 17న జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమం ముందస్తుగా అందేలా చూడాలని, అలాగే జిల్లాలో ఈనెల 17వ తేదీన అన్ని పాఠశాలలు ఇంటర్మీడియట్ ఒకేషనల్ అంగన్వాడి తదితర కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు భోజనం చేసిన తర్వాత 12 సం.లోపు పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలో సగం, 219 సం. ల లోపు వారికి మింగించాలని అన్నారు. పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలంటే ఆరోగ్యం కూడా చాలా అవసరమన్నారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం,రోగ నిరోధక శక్తి పెంపొందాలన్నా పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. 2 సం.పైన నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర అనగా 200 ఎం.జి ట్యాబ్లెట్ భోజనం చేసిన తరువాత చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పిల్లలు, కిషోర బాలల కడు పులో నులి పురుగులు నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను సంబంధిత విద్యా సంస్థలకు ముందస్తుగా అందేలా చర్యలు తీసుకావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశి ంచారు. సంబంధిత ఎంపిడిఓ, మునిసిపల్ కమీషనర్లు ఎన్డిడి యాప్ నందు ఎంత మందుల అవసరమనేది వివరాలు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో వ్యాప్తంగా 5,99, 852 మంది 1 19 సం.ల విద్యార్థినీ విద్యార్థులు అంగన్వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, బడి బయటి పిల్లలు, బడి బయట కౌమార దశలో పిల్లలు, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్, నర్సి ంగ్, డిగ్రీ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలోని వారు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాల్సి ఉంటుందని, దానికి అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడి యట్ అధికారి, డివిఈఓ, డిఎంహెచ్ఓ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి తదితర సంబంధిత అధికారులను అప్రమత్తంగా ఈ కార్యక్ర మాన్ని అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం పకడ్బందీగా జరిగే లా చూడాలని తెలిపారు. జిల్లా పరిషత్ సీఈఓ అందరూ ఎంపిడిఓ లకు ఆదేశాలు ఇచ్చి ఈ కార్యక్రమ అమలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డిఈఓ ప్రసాద్ బాబు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి అరుణ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ బీఎస్కే రజిత, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, డివిఈఓ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, ఆర్ఐఓ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

పదవీ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం - జిల్లాఎస్పీ చేతుల మీదుగా సన్మానం

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 13 ప్రభాతవాత్తనంతపురం కమ్యునికేషన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన హోంగార్డ్ విశ్వనాథ్ కు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ ఛేంబర్లో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి. జగదీష్ హోంగార్డ్